841) భైరవి / పూర్వీకల్యాణి

ప॥ అప్పుడెట్టుండెనో చిత్తమయ్యో యెఱగనైతి। చెప్పుడుమాటలకే నే జేరనైతిగా॥

చ॥ కొసరికొసరి నీపై కోపమున నుంటిగాని। అసమిచ్చి నీతో మాటలాడనైతిగా।

***************************************************************************



***************************************************************************

పసలేని సిగ్గుతోడి పంతాననే వుంటిగాని। ముసిముసి నవ్వు మోవి మోపనైతిగా॥

చ॥ విరహపు కాకల నావిసుపే చూపితిగాని। సరిబిల్చితే నూకొన జాలనైతిగా।

వరుసవంతులకైనే వాదులాడితి గాని। మురిపేన మొక్కితే నే మొక్కనైతిగా॥

చ॥ వేగమే నీవు గూడితే వెస భ్రమసితిగాని। చేగలనీమేను పచ్చిసేయనైతిగా।

భోగపు శ్రీవేంకటేశ పొట్లదొరితిలోన। నీగతి చెన్నుడవైతే నెనసితిగా॥